

మా కలం.. మీ వజ్రాయుధం..

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

APTEL 2022 / 16169

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 75 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 12-08-2026


# హిమాచల్ ప్రదేశ్‌లో... బీభత్సం..!!

## భారీ వర్షాలకు 157 మంది మృతి..

## 257 మంది గల్లంతు

- హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు
- దాదాపు 900 ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం
- దీంతో సుమారు రూ.886 కోట్ల నష్టం వాటిల్లింది
- రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం వెల్లడించింది
- రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం
- కుల్లు, మండి జిల్లాలు అత్యంత తీవ్రంగా ప్రభావితమయ్యాయి
- ముఖ్యంగా కుల్లు అంతటా నదులు, వాగుల్లో పెరిగిన నీటిమట్టాలు
- ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన..




**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇప్పటివరకు 157 మంది మృతిచెందగా.. 257 మంది గల్లంతయ్యారు. జూన్ 30 నుంచి ఆగస్టు 9 మధ్య కాలంలో వరదలు, కొండచరియలు విరిగి పడటం వంటి కారణాలతో ఏకంగా 68 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 89 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడ్డారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు దాదాపు 900 ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో సుమారు రూ.886 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం వెల్లడించింది. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కుల్లు, మండి జిల్లాలు అత్యంత తీవ్రంగా ప్రభావితమయ్యాయి. సుమారు 161 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) వారం రోజులుగా పని చేయడం లేదు. వీటిలో అత్యధికంగా మండిలో 77, సిమ్లాలో 43, కుల్లులో 40 డీటీఆర్‌లు పని చేయకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాల కారణంగా ఏటా కురిసే భారీ వర్షాల మాదిరిగానే ఈ ఏడాదీ వానలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా కుల్లు అంతటా నదులు, వాగుల్లో నీటిమట్టాలు అకస్మాత్తుగా పెరిగాయి. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు ముంచెత్తడం వంటి భయంకరమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి. అలాగే పలు జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, భూమి కుంగిపోవడం వల్ల సుమారు 259 రహదారులు ధ్వంసమయ్యాయి. అత్యంత తీవ్రంగా ప్రభావితమైన మండిలో 120 రోడ్లు మూతపడగా.. ఆ తర్వాత చంబా-42, కుల్లు- 40, సిమ్లాలో 30 చొప్పున రోడ్లు దెబ్బతిన్నాయి. కాగా, రహదారులను పునరుద్ధరించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన పని చేస్తుండగా.. వర్షాల కారణంగా ఆటంకం ఎదురవుతోంది. దీనికి తోడు హిమాచల్ ప్రదేశ్ అంతటా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారిక లెక్కల ప్రకారం 54 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా, ఇంత నష్టం జరిగినా హిమాచల్ ప్రదేశ్ కష్టాలు మాత్రం ఇంకా తీరలేదు. కాంగ్రా, మండి, హమీర్‌పూర్, సిమ్లా, సిర్మౌర్ జిల్లాలకు భారీ వర్ష సూచనలు ఉన్నట్లు సిమ్లా ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆ ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

..2వ పేజీలో



## ఆగస్టు 15న జెండా పండుగను సగర్వంగా నిర్వహించుకుందాం..!!

- ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలి
- దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలి
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి
- 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, సమరయోధులకు నివాళులు అర్పించండి
- ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపు..
- దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుంది
- ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనాలి
- ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నారు : మోదీ

**ఢిల్లీ:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ

..2వ పేజీలో




## ఆక్వా రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త..!!

- ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- అన్నదాతలకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందించనుంది
- సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది

**అమరావతి :** ఆక్వా రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (Andhra Pradesh Government) శుభవార్త తెలిపింది. ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నదాతలకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందించనుంది. ఈ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీపై ఈరోజు (మంగళవారం) ఎనర్జీ శాఖ జీవో ఆర్టీ నంబర్- 57 జారీ చేసింది. కొత్తగా ప్రకటించిన ఆక్వా జోన్లలోని అర్హత కలిగిన అన్ని ఆక్వా ఫారాలకు రూ.1.50లకే యూనిట్ రాయితీని ఏపీ సర్కార్ కల్పించనుంది. APSADA, CAA చట్టాల కింద రిజిస్టరైన అన్ని అర్హత కలిగిన ఆక్వా ఫారాలకు కూడా రూ.1.50లకే యూనిట్ విద్యుత్‌ను ఏపీ సర్కార్ అందించనుంది. సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది. భవిష్యత్తులో APSADA/CAA రిజిస్ట్రేషన్ పొందే అర్హత కలిగిన ఈ ఫారాలకు కూడా రిజిస్ట్రేషన్ తేదీ నుంచి రాయితీ కల్పించనుంది. 2026

..2వ పేజీలో

## మెట్రో ఫేజ్-2 పనుల్లో.. వేగం పెంచాలి..!!

### హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

- ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు
- 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి
- పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి
- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలి
- ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం
- గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశం..
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్..నిర్వహణకు ప్లాన్..
- తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలి
- వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచన..
- గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలి
- పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డి

..2వ పేజీలో

## ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రజలపై ధరల భారం పడకుండా... చూడాలి...!!

- రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించ
- ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలి
- జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15 శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచ రణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వ హణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళి కలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. నివేదిక ప్రకారం.. 2025-26 రెండో త్రైమా సికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్‌టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది.

పల్లె సాక్షి

బుధవారం 12 ఆగస్టు, 2026

# మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలి..!!

**హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి... ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నాం**

**7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి....మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి**

**పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి..మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలి...ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం**

**గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశం......అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్..నిర్వహణకు ప్లాన్..**

**తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలి...వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచన..**

**గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలి....పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.**




**హైదరాబాద్ :** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం ఈరోజు (మంగళవారం) MCRHRDలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి..** పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడు లపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్..** అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో బీభత్సం..!!

**(మొదటిపేజి తరువాయి)** చేసింది. అలాగే చంబా, కుల్లు, సోలన్, బిలాస్‌పూర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ఆక్వా రైతులకు... ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** జూన్ 1వ తేదీ నుంచి రూ.1.50లకే యూనిట్ రాయితీని అమలు చేయనుంది. ఆక్వా ఉత్పత్తి వ్యయంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఏపీ సర్కార్ నిర్ణయంతో ఊరట కలిగింది. ప్రపంచ ఆక్వా ఎగుమతుల మార్కెట్‌లో పోటీ ధర, నాణ్యతతో నిలదొక్కుకునేందుకు ఈ విద్యుత్ రాయితీ అందించనుంది. ఆక్వా రైతుల వివరాలను మత్స్యశాఖ DISCOMలకు అందించనుంది. మత్స్యశాఖ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాయితీ విస్తరణకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## ఆగస్టు 15న జెండా పండుగను సగర్వంగా నిర్వహించుకుందాం..!!

**(మొదటిపేజి తరువాయి)** పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా పాస్‌పోర్టు సేవల్లో అంతరాయం..



**ప్రజల పడిగాపులు**

**విజయవాడ పాస్‌పోర్టు కార్యాలయం వద్ద..**

దేశవ్యాప్తంగా పాస్‌పోర్టు సేవల్లో అంతరాయం ఏర్పడింది. సర్వర్లు పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్, విజయవాడ, తిరుపతిలోని పాస్‌పోర్టు కార్యాలయాల్లో సర్వర్లు పనిచేయక పోవడంతో సుదూర ప్రాంతాల నుంచి అక్కడికి వచ్చిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విజయవాడలో పెద్ద ఎత్తున ప్రజలు ఉదయం నుంచీ పడిగాపులు కాస్తున్నారు. వీరిలో అత్యధికంగా విద్యార్థులు ఉన్నారు. కేటాయించిన స్లాట్ ప్రకారం వచ్చామని.. సాంకేతిక సమస్యపై అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ్టి అపాయింట్‌మెంట్లను మరో రోజుకు రీషెడ్యూల్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## పైసా ఖర్చు లేకుండా నెలకు రూ.9250 ఆదాయం..

**ఈ సూపర్ స్కీమ్ గురించి తెలిస్తే అవాక్కవ్వాల్సిందే..**

**ప్రతి నెలా చేతికి ఖచ్చితంగా రూ.9250 రాబడి వచ్చేలా ఒక సురక్షితమైన పథకం ఉంటే ఎలా ఉంటుంది? మార్కెట్ రిస్క్ ఏమాత్రం లేకుండా మీ కష్టార్జితానికి పూర్తి భద్రతతో పాటు స్థిరమైన వడ్డీని ఇచ్చే మార్గం కోసం వెతుకుతున్నారా? అయితే మీకు పోస్ట్ ఆఫీస్ అందిస్తున్న మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ కంటే ఉత్తమమైన ప్రత్యామ్నాయం మరొకటి ఉండదు.**



ప్రస్తుత రోజుల్లో సంపాదించడం ఎంత ముఖ్యమో, సంపాదించిన సొమ్మును సరైన చోట పెట్టుబడి పెట్టి సురక్షితమైన రాబడి పొందడం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసిన వారు, మహిళలు, ప్రతి నెలా మంచి రాబడిని కోరుకునే వారి కోసం పోస్టాఫీస్‌లో ఎన్నో అద్భుత పథకాలు ఉన్నాయి. వీటిలో అత్యంత పాపులర్ పథకం.. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్. షేర్ మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా, కేంద్ర ప్రభుత్వ పూర్తి గ్యారెంటీతో నడిచే ఈ పథకంలో ఒకసారి డిపాజిట్ చేస్తే చాలు.. ఐదేళ్ల పాటు ప్రతి నెలా ఖచ్చితంగా రూ.9250 వరకు స్థిరమైన వడ్డీ ఆదాయాన్ని మీ చేతికి అందిస్తుంది.

**పథకం ముఖ్య వివరాలు...** కాలపరిమితి: ఈ పథకం మెచ్యూరిటీ కాలం 5 సంవత్సరాలు. ఐదేళ్ల పాటు మీ డిపాజిట్ భద్రంగా ఉంటుంది. ఆకర్షణీయమైన వడ్డీ రేటు: ప్రస్తుతం ఈ పథకంపై సంవత్సరానికి 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తున్నారు. సింగిల్ అకౌంట్: గరిష్టంగా రూ. 9 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. జాయింట్ అకౌంట్: దంపతులు లేదా ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు కలిసి గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. నెలకు రూ. 9,250 రాబడిని ఎలా పొందవచ్చు? పెట్టుబడిదారులు తమ వద్ద ఉన్న పొదుపు మొత్తాన్ని గరిష్ట పరిమితిలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ పథకం నుండి నెలకు రూ.9250 ఆదాయాన్ని సంపాదించవచ్చు. పెట్టుబడి మొత్తం: మీరు భార్యాభర్తలు కలిసి ఒక జాయింట్ ఖాతా తెరిచి గరిష్ట పరిమితి ప్రకారం రూ.15 లక్షలు డిపాజిట్ చేశారనుకుందాం. వార్షిక వడ్డీ లెక్కింపు: 7.4శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 15 లక్షల అసలుపై సంవత్సరానికి రూ.1,11,000 వడ్డీ వస్తుంది. నెలవారీ చెల్లింపు: ఈ రూ.1,11,000 వార్షిక వడ్డీని 12 నెలలకు విభజిస్తే.. మీకు ప్రతి నెలా రూ.9,250 మీ ఖాతాలోకి జమ అవుతుంది. అంటే ఐదేళ్ల కాలంలో మీరు పెట్టిన రూ. 15 లక్షల అసలు అలాగే భద్రంగా ఉంటుంది. దాంతో పాటు ప్రతీ నెలా రూ.9,250 చొప్పున 5 సంవత్సరాలలో మొత్తం రూ.5,55,000 ల వడ్డీ ఆదాయాన్ని మీరు పొందుతారు. మెచ్యూరిటీ ముగిశాక మీ రూ.15 లక్షలను తిరిగి వెనక్కి తీసుకోవచ్చు లేదా కావాలంటే పథకాన్ని పొడిగించుకోవచ్చు.

**ఈ పథకం ఎవరికి ఉపయోగపడుతుంది?...** పదవీ విరమణ పొందిన వారు తమకు వచ్చిన గ్రాట్యుటీ, పిఎఫ్ మొత్తాన్ని ఇందులో డిపాజిట్ చేసి, పెన్షన్ తరహాలో నెలకు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. నెలకు తగినంత నిలకడైన ఆదాయం కోరుకునే మహిళలు, సీనియర్ సిటిజన్లకు ఇది ఎంతో అనుకూలమైన మార్గం. మార్కెట్ రిస్క్ లేకుండా ఖచ్చితమైన రాబడి కోరుకునే వారికి ఇది సరైన వేదిక.... మీ సమీపంలోని పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించి, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, చెక్ బుక్ ద్వారా చాలా సులభంగా ఈ పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఖాతాను తెరవవచ్చు.

## ప్రకృతితో ముడిపడిన జీవితాలు.. హిమాలయ వాసులపై సద్గురు అదిరిపోయే ఫోటో బుక్..

**హిమాలయాల మంచు శిఖరాల వెనుక.. ఆధునిక ప్రపంచానికి దూరంగా జీవిస్తున్న ఆ మనుషుల ముఖాల్లోని భావాలు ఏం చెబుతున్నాయి? సాంకేతిక కాలుష్యానికి దూరంగా, కేవలం ప్రకృతి ఒడిలోనే రూపుదిద్దుకున్న ఆ అరుదైన మనుషుల జీవితాలు రేపు మనకు కనిపిస్తాయా? దశాబ్దాలుగా హిమాలయాల లోతుల్లో ప్రయాణిస్తూ, అక్కడి మారుమూల తెగల ప్రజల అరుదైన జీవితాలను తన కెమెరా కంటితో బంధించారు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సద్గురు. ఆ విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం..**

ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు దశాబ్దాలుగా హిమాలయ ప్రాంతాల్లో జరిపిన పర్యటనల్లో తాను కలుసుకున్న ప్రజలు, వారి జీవన విధానాన్ని దృశ్యరూపంలో ఆవిష్కరిస్తూ రూపొందించిన కొత్త ఫోటో వ్యాస పుస్తకం డిసప్పియరింగ్ ఫేసెస్ ఢిల్లీలో ఘనంగా ఆవిష్కృతమైంది. ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. పెంగ్విన్ ఇండియా ప్రచురించిన ఈ పుస్తకం.. నేపాల్, టిబెట్‌లోని సుదూర, మారుమూల హిమాలయ ప్రాంతాల్లో నివసించే ప్రజల విశిష్టమైన జీవిత చిత్రాలను, వారి ముఖాల్లోని భావాలను పాఠకులకు కళ్లకట్టేలా చూపిస్తుంది.




**ప్రకృతితో ముడిపడి ఉన్న జీవితం..** పుస్తక ఆవిష్కరణ అనంతరం ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత ఆనంద్ రంగనాథన్‌తో జరిగిన సంభాషణలో సద్గురు ఈ ఫోటోల వెనుక ఉన్న జ్ఞాపకాలను పంచుకున్నారు. "త్వరలోనే అదృశ్యమైపోయే ఒక అరుదైన యుగానికి ఈ ముఖాలు ప్రతిరూపాలు. ఆధునిక సమాచార కాలుష్యానికి దూరంగా, కేవలం వెలుగునీడలు, వేడి-చలి, వసంతాలు-చలికాలాల అనుభూతులతో మాత్రమే రూపుదిద్దుకున్న ముఖాలివి. మన జ్ఞానేంద్రియాలు మనిషిని జీవన సరిహద్దుల వైపు తీసుకెళ్తాయి. అక్కడ ఎలాంటి అనవసరమైన సమాచారం ఉండదు. రూపురేఖల్లో ఎంతో సాధారణంగా అనిపించినా.. ఆయా ప్రాంతాల నేల, గాలులు, నీరు, మనుషులతో ముడిపడి ఉన్న బలమైన అనుభవాల సమృద్ధి వారి ముఖాల్లో కనిపిస్తుంది. గత ఐదు దశాబ్దాలుగా, హిమాలయాల అందాల కంటే ఈ మనుషుల ముఖాలే నన్ను ఆ పర్వతాల లోతుల్లోకి ఆకర్షించాయి" అని సద్గురు తెలిపారు.

**హిమాలయాలతో సద్గురు అనుబంధం...** 2006లో మొదటిసారిగా మానససరోవరం, కైలాస పర్వతాలకు ప్రయాణం ప్రారంభించిన సద్గురు, నాటి నుంచి నిరంతరం ఆధ్యాత్మిక సాధకులను హిమాలయ యాత్రలకు తీసుకెళ్తున్నారు. 2025లో తొలిసారిగా కైలాస పర్వతానికి బైక్ యాత్ర చేపట్టిన ఆయన, ఈ ఏడాది కూడా మోటార్ సైకిల్‌పైనే హిమాలయ పవిత్ర భూమికి పునరాగమనం చేయడానికి సిద్ధమవుతున్నారు. మానవాళి శ్రేయస్సు, సచేతనత్వాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు హిమాలయాలతో సద్గురుకి ఉన్న అనుబంధం ప్రత్యేకమైనది.

**పుస్తకం ఎక్కడ లభిస్తుంది?...** పెంగ్విన్ ఇండియా ప్రచురించిన డిసప్పియరింగ్ ఫేసెస్ హార్డ్‌బ్యాక్, పేపర్‌బ్యాక్ ఎడిషన్లలో అందుబాటులో ఉంది. ఈ పుస్తకం అమెజాన్, క్రాస్‌వర్డ్, స్వప్నఆన్‌లైన్, అట్లాంటిక్ అధికారిక వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంది.

# సంపాదకీయం

## అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

**అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలిగాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు అధికారులు ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలయ్యాయి.**




**అమరావతి :** అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలిగాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు అధికారులు ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈరోజు (మంగళవారం) ఈ వ్యాజ్యాలను కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి: సీఎం చంద్రబాబు

**అమరావతి :** ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని సీఎం సూచించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



తమ ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్‌వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనమని తెలిపారు. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరిస్తే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని.. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించామని అన్నారు. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుందని చెప్పారు. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని.. వీటిని అధిగమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మరోసారి హాట్ టాపిక్‌గా మారిన త్రిష.. ఏఐఏడీఎంకే నేత సంచలన వ్యాఖ్యలు!

తమిళనాడు రాజకీయాల్లో నటి త్రిష పేరు మరోసారి తీవ్ర రాజకీయ వివాదానికి కేంద్రంగా మారింది. ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కజగం (ఎంఖ) అధినేత జోసఫ్ విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని ఏఐఏడీఎంకే సీనియర్ నేత ఆర్.బి. ఉదయకుమార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. విజయ్‌తో త్రిషకు ఉన్నట్లు ప్రచారంలో ఉన్న వ్యక్తిగత సంబంధాలను ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలపై త్రిష అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 8న తూత్తుకుడిలో జరిగిన జయలలిత పెరవై సమావేశంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఉదయకుమార్.. విజయ్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ త్రిష పేరును ప్రస్తావించినట్లు కథనాలు వెలువడ్డాయి. "విజయ్ ప్రియమైన త్రిషను ఉప ముఖ్యమంత్రిగా ఎప్పుడు నియమిస్తారో తమిళనాడు ఎదురుచూస్తోంది" అంటూ ఆయన వ్యాఖ్యానించి రాజకీయ దుమారానికి ఆజ్యం పోశారు. కావేరీ జలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వ విధానాలపై రాజకీయ విమర్శ చేయాల్సిన సందర్భంలో ఓ మహిళా సినీ ప్రముఖురాలి వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావించడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. ఉదయకుమార్ వ్యాఖ్యలపై త్రిష అభిమానులు తీవ్రంగా స్పందించారు. మదురైలోని పలు ప్రాంతాల్లో ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ త్రిష ఫ్యాన్స్ అసోసియేషన్ పోస్టర్లు ఏర్పాటు చేశాయి. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడానికి సినీ నటుల వ్యక్తిగత జీవితాలను ఉపయోగించుకోవడం సరికాదని అభిమానులు మండిపడుతున్నారు. ఇప్పటికే త్రిషపై రాజకీయ వేదికల నుంచి వచ్చిన వ్యాఖ్యలు తమిళనాడులో వరుస వివాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు మరోసారి అదే చర్చను ముందుకు తెచ్చాయి. ఇదే అంశానికి కొనసాగింపుగా గత వారం డీఎంకే నాయకుడు, ప్రస్తుత ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు కూడా తీవ్ర వివాదానికి దారితీశాయి. కావేరీ జలాలపై జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు త్రిష పేరుతో నినాదాలు చేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి ఉదయనిధి ద్వంద్వార్థం వచ్చేలా స్పందించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యాఖ్యలపై టీవీకే మహిళా విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ఉదయనిధిని పోలీసులు అరెస్టు చేయగా, విచారణ తర్వాత ఆయన విడుదలయ్యారు. అయితే తాను ఎలాంటి అభ్యంతరకర వ్యాఖ్య చేయలేదని ఉదయనిధి ఖండించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని డీఎంకే కూడా వాదించింది.



**విజయ్-త్రిష పేర్లు ఎందుకు తెరపైకి వస్తున్నాయి?...** సినీ రంగంలో విజయ్, త్రిష కలిసి నటించిన సినిమాలు, వారి మధ్య స్నేహం గురించి గతంలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఇద్దరి పేర్లు తరచూ సోషల్ మీడియాలో చర్చకు వస్తుంటాయి. అయితే వ్యక్తిగత సంబంధాలపై వచ్చిన ఊహాగానాలకు ఇద్దరూ అధికారికంగా ఎలాంటి నిర్ధారణ ఇవ్వలేదు. విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంఖను స్థాపించిన తర్వాత ఈ అంశం రాజకీయ ప్రత్యర్థులకు విమర్శల అస్త్రంగా మారింది. ఈ ఏడాది ప్రారంభంలో కూడా బీజేపీ నేత నైనార్ నాగేంద్రన్.. విజయ్ రాజకీయ ప్రయాణాన్ని విమర్శించే క్రమంలో త్రిష పేరును ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో త్రిష తరఫున ఆమె న్యాయ బృందం స్పందించింది.

**సినిమా నుంచి రాజకీయాల దాకా..** విజయ్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తమిళనాడులో సినిమా, రాజకీయాలు మరోసారి బలంగా కలిసిపోతున్నాయి. ఎంఖ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులకు ప్రభుత్వ కమిటీల్లో చోటు దక్కడం ప్రతిపక్ష విమర్శలకు కారణమవుతోంది. నిర్మాత అర్చన కలపథిని తమిళనాడు హిందూ మత, ధార్మిక దానాల శాఖకు సంబంధించిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి కమిటీలో నియమించడం కూడా ఇదే రాజకీయ చర్చలో భాగంగా ప్రస్తావనకు వచ్చింది. దీంతో ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే క్రమంలో వ్యక్తిగత సంబంధాలు, సినీ ప్రముఖుల పేర్లను రాజకీయ విమర్శల్లోకి తీసుకురావడం తమిళనాడులో కొత్త రాజకీయ చర్చకు దారితీస్తోంది.

**రాజకీయ విమర్శలకు హద్దులు ఎక్కడ?** తాజా వివాదం కేవలం త్రిష పేరు చుట్టూ తిరిగే రాజకీయ దుమారం మాత్రమే కాదు. ప్రత్యర్థి నాయకుడిని విమర్శించడానికి మహిళల వ్యక్తిగత జీవితాలను ప్రస్తావించడం సరైన రాజకీయ పద్ధతేనా? అనే ప్రశ్న తెరపైకి వస్తోంది. ప్రభుత్వ విధానాలు, కావేరీ జలాల సమస్య, పరిపాలనా వైఫల్యాలు వంటి అంశాలపై ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉన్నప్పటికీ.. వ్యక్తిగత సంబంధాలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం ప్రజా చర్చ నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మరోవైపు ఎంఖ కూడా ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఇప్పటికే మహిళా విభాగం ద్వారా ఫిర్యాదులు, నిరసనలు మొదలైన నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఈ వివాదం మరింత ముదిరే అవకాశముంది. మొత్తంగా.. త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్‌పై రాజకీయ విమర్శల మధ్య ఆమె పేరును ప్రస్తావించడం.. ఇప్పుడు అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య కొత్త రాజకీయ అగ్గిని రాజేసింది.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

(ఎం ఎస్ పీ) మండల కన్వీనర్‌గా...

# కొలమాన్ పేట మారెప్ప

**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) అనుబంధ సంఘం**

**కోసిగి టుడే! పల్లె సాక్షి) ఆగస్టు 11 :** మహజన సోషలిస్ట్ పార్టీ కోసిగి మండల కన్వీనర్‌గా కొలమాన్ పేట గ్రామానికి చెందిన ఆవుల మారెప్ప నియామకం అయ్యారు



. (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇన్చార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ , కో ఇన్చార్జ్ ఎస్ సుభాష్ చంద్ర మాదిగ , మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో , కోసిగి మండల అధ్యక్షుడు చింతకుంట సామేల్ అధ్యక్షతన కోసిగి మండలం లో గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పీ గ్రామ కమిటీల నిర్మాణం , జాతి హక్కులు , ఆత్మగౌరవం అధికారం లక్ష్యంగా కోసిగి మండలంలో అన్ని గ్రామాలలో పునర్నిర్మాణం కోసం పనిచేయడానికి కన్వీనర్ కో కన్వీనర్లను నియమించారు కన్వీనర్‌గా కొలమాన్ పేట మారెప్ప మాదిగ , కో కన్వీనర్లుగా సజ్జలగూడెం నరసింహులు పెద్ద బోంపల్లి సామేల్ వందగల్లు లింగమూర్తి , చిన్న అంజినేయులు , కోసిగి అయ్యప్ప , కొట్టాల భీమన్న మాదిగలను నియమించారు .కోసిగి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు నూతన కన్వీనర్లు కలిసి మండలం లోపునర్నిర్మాణం కోసం పని చేయాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కో కన్వీనర్ కొట్టాల జయన్న మాదిగ కౌతాలం మండల ఎం ఎస్ పీ అధ్యక్షుడు కె శంకరప్ప మాదిగ .దుర్గప్ప కోసిగి మండలం కమిటీ ఉపాధ్యక్షులు ప్రకాశం కార్యదర్శి ఐరన్గళ్ హనుమంతు , వందగల్లు నరసయ్య , జుమ్మాలదిన్నె రాజు చిర్తనకల్ సోని సురేష్ , మాదిగ , తోట నరసింహులు , ఐరన్ గళ్ ప్రకాష్ , జేమ్స్ , బజారి , భాస్కర్ , ఆనంద్ అగసనూర్ ఆనంద్ , వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో...

# ఏపీ మోడల్ స్కూల్‌లో ఫస్ట్

**సిపిర్ (కార్డిపుల్మనరీ రెసుసైటేషన్) పై అవగాహన**

**బనగానపల్లె ఆగస్టు 11 పల్లె సాక్షి** బనగానపల్లె పట్టణంలో సబ్ బ్రాంచ్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ శ్రీ హనుమంతు రెడ్‌క్రాస్ సొసైటీ ట్రెజరర్ మరియు ఏపీ మోడల్ స్కూల్ SMC వైస్ చైర్మన్ శ్రీ పరమేశ్వరుడు రెడ్‌క్రాస్ సొసైటీఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మరియు స్కూల్ ావీజ కమిటీ సభ్యులు శ్రీ దాదా ఖాజా పీర్ సీనియర్ టీచర్ శ్రీ +.శేఖర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి.ఎ రామలక్ష్మి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి 9, 10 ఒ ఇంటర్మీడియేట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో సిపిర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారురెడ్‌క్రాస్ సొసైటీ బనగానపల్లె సబ్ బ్రాంచ్ చైర్మన్ శ్రీ సైఫుల్లా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సిపిర్ పై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు ప్రజల్లో ప్రాణ రక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రామలక్ష్మి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.







# ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మృతి

**మహానంది, ఆగస్టు 11, పల్లె సాక్షి:** మహానంది మండలం ఎం. తిమ్మాపురం గ్రామానికి చెందిన ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత (45) మంగళవారం గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతిచెందారు. తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ నందు సమావేశం నిర్వహించేందుకు వెళ్లగా అక్కడున్న వారితో మాట్లాడుతూ ఉండగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.హుటాహుటిన అక్కడ ఉన్న తోటి ఉద్యోగులు చికిత్స నిమిత్తం నంద్యాలలోనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.పలువురు అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# మహానందిలో పేరుకపోయిన చెత్త..డ్రైనేజీ

## కుప్పలు తెప్పలుగా దర్శనం!... పేరుకే స్పెషల్ అధికారులు..

**మహానంది, ఆగస్టు 11, పల్లె సాక్షి:**



మహానందిలో కుప్పలు తెప్పలుగా చెత్త కుప్పలు దర్శనమిస్తూ డ్రైనేజీ కాలువలు దుర్వాసన వెదజల్లుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్న కాలనీవాసులు. మహానంది మండలం మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీ నందు ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలతో దర్శనమిస్తూ, డ్రైనేజీ కాలువలు చెత్తతో పేరుకుపోయి భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నట్లు స్థానిక గ్రామస్తులు తెలుపుతున్నారు. గత కొద్ది రోజులుగా మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త వాహనాలు రాకపోవడంతో ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా చెత్త దిబ్బలు దర్శనమిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. పంచాయితీ కాల వ్యవధి అయినప్పటినుండి గ్రామంలో స్పెషల్ అధికారుల పరిపాలన జరుగుతున్న పేరుకే స్పెషల్ అధికారులు అనాల్సిందే గాని గ్రామంలో









ఏనాడు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించిన అధికారులు ఎవరూ లేరని మండిపడుతున్నారు. చెత్తను సేకరించి సైకిళ్ళు, ట్రాక్టర్ చూపడానికి మాత్రమే ఉన్నట్లుగా, మున్సిపాలిటీకి ఏ విధంగా ఉపయోగకరంగా వినియోగంలో లేనట్లు ఓ మూలన పడేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా



అధికారులు స్పందించి చెత్త కుప్పలను, డ్రైనేజీ కాలువలో ఉన్నటువంటి వ్యర్థాలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండ

**18వ విడతగా 83 మందికి రూ.47.37 లక్షల సీఎం సహాయనిధి పంపిణీ**

**మంత్రాలయం టీడీపీ ఇంచార్జి యన్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న**

**పెద్దకడబూరు ఆగస్టు 11 (పల్లెసాక్షి ):** కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అండగా ఉంటుందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి





కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని సీఎం సహాయనిధిలో భాగంగా,మంగళవారం మంత్రా లయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి, యువనాయకులు, ఎన్.రాకేష్ రెడ్డి, ఎన్.రాజారెడ్డి 18వ విడతగా 83 మంది లబ్ధిదారులకు రూ.47,37,394/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు.పెద్దకడుబూరు మండలం - 20 మంది - రూ.9.53 లక్షలు ఇప్పటివరకు 572 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3 కోట్ల మేర సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పెద్దకడబూరు లో వడ్డే ప్రవీణ్ కుమార్ కు 1. లక్ష 20.000 రూపాయలు చెక్కును టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోట్రూ రామాంజనేయులు,బూత్ ఇంచార్జి తలారి అంజి ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని తెలిపారు. కంబలదిన్నె గ్రామానికి చెందిన దొడ్డల ఈరన్న కు 79.000 వేలు చెక్కును సొసైటీ చైర్మన్ జెల్ల శంకర్, టిడిపి గ్రామ అధ్యక్షులు నాగేంద్ర,భీమేష్ ఆధ్వర్యంలో, బాధితునికి





అందజేశారు,కల్లుకుంట గ్రామానికి చెందిన కురువ జయమ్మకు 24.746 రూపాయలు,షేక్ తాహెరా కు 34.791 రూపాయలు, రంగాపురం అభికు 28.734 రూపాయలు,చెక్కులను బీసీ. నరసప్ప,రంగాపురం నరసింహులు, దాసప్ప రెడ్డి, మల్లన్న, లక్మికాంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని వారు తెలిపారు. చిన్న తుంబలం గ్రామానికి చెందిన చెవుల భీమన్నకు 51,వేలు,బాపురం గ్రామానికి చెందిన చిన్న రంగారెడ్డి భార్య గంగోత్రికి 58.000 చెక్కును సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప,టిడిపి మండల కార్యదర్శి కురువ పూజారి ఈరన్న, గ్రామ అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని వారన్నారు.ఈ సందర్భం గా ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు నాయకులు,మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పేద ప్రజలను సొంత కుటుంబ సభ్యులుగా భావించి,ఆపద సమయంలో అండగా నిలిచేలా సీఎం సహాయనిధిని అందిస్తున్నారు.మన నియోజకవర్గంలో ఏ కుటుంబానికైనా అనారోగ్య సమస్య వచ్చి





ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే సమస్యను నా దృష్టికి తీసుకురండి.మీకు వీలైనంత వరకు, ప్రభుత్వ సహాయాన్ని అందేలా చేసి ప్రతి కుటుంబానికి అండగా నిలబడేందుకు నేను ఎప్పుడూ ముందుంటాను" అని తెలిపారు.సీఎం సహాయనిధి ద్వారా తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి, తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా కృషి చేసిన ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డికి లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల కోడిగుడ్లు యేసేపు,చిన్న తుంబలం సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప,టీడీపీ ఉపాధ్యక్షులు నల్లమల్ల విజయ్ కుమార్, టీడీపీ నాయకులు,ప్రజాప్రతినిధులు,క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జిలు,గ్రామ అధ్యక్షులు టీడీపీ,ఐటీడీపి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు నిరుపేద కుటుంబానికి

# ఆర్థిక సహాయం

**మంత్రాలయం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి.... వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి**

**పెద్దకడబూరు గ్రామానికి చెందిన గింజ చంద్రమ్మ మనవరాలు పెళ్లికి 25,000 వేలు ఆర్థిక సహాయం**

**ఆదోని నియోజకవర్గం పరిశీలకులు ఆర్. పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి**

**పెద్దకడబూరు ఆగస్టు 11 (పల్లెసాక్షి):** మనసున్న మహారాజు మంత్రాలయం శాసనసభ్యులు వై.బాలనాగి రెడ్డి,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి నిరుపేద కుటుంబానికి చేయూత మంత్రాలయం నియోజవర్గంలో ప్రతి నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలకు ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండే ఏకైక కుటుంబం భీమా కుటుంబం ప్రజల మనిషి ప్రజా బాంధవుడు రైతుబిడ్డ తన పరిపాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునే గొప్ప మనసున్న వ్యక్తి..మంగళవారం పెద్దకడబూరులోని ఎస్సీ కాలనీకి సంబంధించిన హరిజన గింజ చంద్రమ్మ మనవరాలు పెండ్లి కి 25.000/రూపాయలు హార్థిక సాయం చేయడం జరిగింది..ఇటీవల కాలంలో బనవాసి దగ్గర బైక్ ఆక్సిడెంట్ లో గింజ ప్రభు చనిపోయారని తండ్రినీ కోల్పోయిన పెళ్లి కూతురుకీ దుక్క సాగరం లో వున్నా



కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం భీమా కుటుంబం అండగా నిల్చింది.. మంత్రాలయం నియోజకవర్గంలో ఏ కుటుంబానికి కష్టమొచ్చినా భీమ కుటుంబం వైసిపి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటుందని నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆదోని నియోజకవర్గం పరిశీలకులు వైఎస్ ఆర్ సి పి జిల్లా ప్రధాన కార్యదర్శి,ఆర్.పురుషోత్తం రెడ్డి వైస్సార్సీపీ మండల కన్వీనర్ బాపురం రామ్ మోహన్ రెడ్డి,ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జె .ముక్కరన్న బి.అర్లప్ప,మేకల రాజు, పూజారి రాజు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com